విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

జిల్లాలో 102 గ్రామాల్లో రీ సర్వే పూర్తి : కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు , భూరక్ష పథకం క్రింద జిల్లాలో మొదటి దశలో రీ సర్వే చేపట్టినట్లు 112 గ్రామాలకు గాను 102 గ్రామాలలో రీ సర్వే పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సీసీఎల్ఏ సాయిప్రసాద్ గురువారం అమరావతి సచివాలయం నుండి జిల్లా. కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి జిల్లాల్లో రీ సర్వే సమీక్షించారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో రీ సర్వే ప్రగతి వివరిస్తూ జిల్లాలో మొదటి దశ రీసర్వే చేపట్టిన 112 గ్రామాలకుగాను 102 గ్రామాలలో రీ సర్వే పూర్తి (13వ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని 101 గ్రామాల్లో ఫైనల్ ఆర్వోఆర్ పబ్లిష్ చేయడం జరిగిందన్నారు. 75 గ్రామాలకు సంబంధించి భూహక్కు పత్రాలు జనరేట్ చేయడం జరిగిందని, జనరేట్ అయిన గ్రామాల్లో భూహక్కు పత్రాలు పంపిణీ చేయడం జరుగుచున్నదని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, సర్వే ఎడి గోపాల్ రాజ్, సూపరింటెండెంట్ ల్యాండ్స్ రాధిక పాల్గొన్నారు.

కందుకూరు ఘటన బాధాకరం

విశాలాంధ్ర-మచిలీపట్నం : కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ జరుగుతుండగా చోటు చేసుకున్న తోపులాటలో ప్రమాదవశాత్తూ మురుగు కాలువలో పడి 8 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మృతి చెందడం, మరికొందరు ఆసుపత్రి పాలవడం చాలా దురదృష్టకరమని. మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి కార్యకర్తలే బలం అటువంటి కార్యకర్తలే ఇలా ప్రమాదంలో మృతి చెందడం చాలా విచారకరం .ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి ఒక్కొక్క కుటుంబాలకు 10 లక్షలు సాయం చేస్తామని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఇప్పటికే ప్రకటించడం జరిగిందన్నారు. బాధితుల పిల్లలను ఎన్టీఆర్ ట్రస్టు విద్యాసంస్థల్లో చదివిస్తాం అన్నారు.

ఆత్మలకు శాంతి చేకూరాలి : రావి

విశాలాంధ్ర-గుడివాడ : కందుకూరు సభలో ప్రమాదవ శాస్తూ మరణించిన మృతుల ఆత్మకు భగవంతుడు శాంతి చేకుర్చలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులతో కలసి రావి కందుకూరి సభలో మృతి చెందిన 8మంది చిత్రాపటాలకు క్రొవ్వొత్తులు వెల్గించి నివాళుఅర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ జరుగుతుండగా చోటు చేసుకున్న తోపులాటలో ప్రమాదవశాస్తూ మురుగు కాలువలో పడి 8 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మృతి చెందడం, మరికొందరు ఆసుపత్రి పాలవడం చాలా దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసే మురళీ, శొంఠి రామకృష్ణ, వసంతవాడ దుర్గరావు, పంద్రాజు సాంబయ్య, పోలాసి ఉమా మహేశ్వరరావు, జానీషరీఫ్, సర్కార్, తులసీరాణి, తదితరులు పాల్గొన్నారు. కందుకూరు ఘటనలో అసువులు బాసిన కుటుంబాలకు టీడిపి అండగా ఉంటుంది- పిన్నమనేనిలు సంతాపం కందుకూరులో జరుగుతున్న చంద్రబాబు పర్యటనలో చోటు చేసుకున్న అపశృతి బాధాకరమని, అసువులు బాసిన టిడిపి కార్యకర్తలు కుటుంబాలకు యావత్ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, బాధిత కుటుంబాలకు మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జిలు ప్రగాఢ సంతాపం తెలిపారు.

వెనిగండ్ల పౌండేషన్ ఆర్థిక సాయం

కందుకూరు చంద్రబాబు పర్యటనలో అసువులు బాసిన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు వెనిగండ్ల ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేస్తునట్లు వెనిగండ్ల రాము తెలిపారు. ఈ సందర్భంగా అయన ఒక ప్రకటనలో వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు 50వేలు, క్షతగాత్రుల కుటుంబాలకు 10వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేస్తునట్లు తెలిపారు.

మృతులకు నివాళులు

విశాలాంధ్ర-కూచిపూడి : కందుకూరు లో బుధవారం జరిగిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షోలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన 8 మంది తెలుగు దేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు మొవ్వలో గురువారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మృతుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమం మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మండవ శ్రీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో తీర్మానించటం జరిగింది. జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు తాతినేని పూర్ణచంద్రరావు మొవ్వ, కూచిపూడి, పెదపూడి, మొవ్వ పాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు ఈడే నాగేశ్వరరావు, వీరంకి తులసీ దాసు, మురారి పూర్ణచంద్రరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, మండవ కోటేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, అల్లాడిశెట్టి రాఘవయ్య, జువనపూడిశ్యాం తదితరులు పాల్గొన్నారు..

టీడీపీ నాయకుల సంతాపం

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 14వ వార్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద కందుకూరులో ప్రమాదవశాత్తు మృతి చెందిన టిడిపి కార్యకర్తలకు సంతాపం తెలిపి ఘన నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో పట్టణ ప్రధాన కార్యదర్శి వాహెబ్ ఖాన్ 14వ వార్డు ఇన్చార్జ్ అనుముల పూర్ణచంద్ర రావు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కమ్మగంటి వెంకటేశ్వరరావు, తమ్మా. భీమయ్య, పరసా. జితేంద్ర, వెలిగట్ల ప్రసాద్, కుర్షిద్ బేగం, సేనాపతి అజయ్, రిబ్బా. పవన్, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు మృతులకు నివాళి

విశాలాంధ్ర-చల్లపల్లి: కందుకూరు ప్రమాద దుర్ఘటనపై చల్లపల్లి మండల టీడీపీ నేతలు, కార్యకర్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి చల్లపల్లి ప్రధాన సెంటర్లో కొవ్వొత్తులు వెలిగించి మృతిచెందిన టీడీపీ కార్యకర్తల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నివాళులు అర్పించారు. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, జిల్లా తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ పిట్టు వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, నిడమానూరి దిలీప్కుమార్, మోర్ల ప్రసాద్, తాతా ప్రదీప్, రావులపల్లి పండు, జుజువరపు భాగ్యారావు, జన్ను నాంచారయ్య, బెల్లంకొండ అర్జునరావు, బి.కనకదుర్గ, కుంభా కృష్ణ, మధిరి రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన M/s.టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లి. (TCHFL)విజయవాడ బ్రాంచివారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు కృష్ణా జిల్లా, పమిడిముక్కల(మం), చోరగుడి గ్రామ డోర్.నెం.61- 122 కాపురస్తులు అంకట(లేటు) ఏడుకొండలు గారి కుమారుడు రఘునాథ్ గారు ది.13-04-2022న దఖలు దస్తావేజు నెం. 980/2022 యస్.ఆర్.ఓ.పామర్రు ద్వారా అంకట జగదీశ్వరి వగైరా వద్ద నుండి దఖలు పొంది ఆయన మాత్రమే సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నానని చెప్పి యున్నారు. సదరు ఆస్తి అంకట ఏడుకొండలు, వారి సోదరుడు అంకట కోటేశ్వరరావు గార్లు కలసి 1984సం॥కు పూర్వమే మౌఖికవాటిగా పంచుకొని ఎవరివాటాకు రాబడిన ఆస్తిని వారే స్వాధీన పరచుకొని సర్వ హక్కులతో అనుభవించుచున్నారు. ఇట్టి స్థితిలో సదరు అంకట ఏడుకొండలు గారు ఎటువంటి లిఖితపూర్వక ఏర్పాట్లు చేయకనే మరణించిన దరిమిలా వారి ముఖ్య వారసులైన అంకట జగదీశ్వరి వగైరాలకు సంక్రమించి అట్టి ఆస్తిని అంకట జగదీశ్వరి వగైరాలు పై దఖలు దస్తావేజు ద్వారా అంకట రఘునాథ్ గారికి దఖలుచేసి యున్నారు. అట్టి ఆస్తికి ఎటువంటి లింకు డాక్యుమెంట్లు లేవని చెప్పి అట్టి ఆస్తిపై నాక్లయింటును ఋణముకొరకు సంప్రదించి యున్నందున సదరు షెడ్యూలుఆస్తిపై మంజూరు చేయు ఋణముపై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లెయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లెయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంత రమువచ్చు ఆక్షేపణలు,వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయజాలవు.

షెడ్యూలు:కృష్ణాజిల్లా, పామర్రు సబ్.డి. పమిడిముక్కల(మం) చోరగుడి గ్రామ రీ సర్వే నెం.388/7, 14, 390/1లలో య. 0-15 సెంట్లలో ఉత్తరం వైపున చ.గ.441లు నివేశనా స్థలము అందలి డోర్.నెం.1-64 గల ఆస్తికి హద్దులు..తూర్పు:అమిరెడ్డి శ్రీనివాసరావుగారి స్థలము లిం.79.6లు,దక్షిణం:అంకట కోటేశ్వరరావుగారి స్థలం, లిం.116లు,పడమర:పంచాయితీరోడ్డు, లిం. 76లు, ఉత్తరం: కత్తిక రాఘవయ్య గారి స్థలం, లిం.117.6లు.

సాంబేలు అంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, షుభ టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ.సెల్: 9949533987
విజయవాడ. తేది: 29-12-2022

మృతులకు సంతాపం

విశాలాంధ్ర-కోడూరు : కందుకూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో అపశృతి చోటు చేసుకుని 8 మంది చనిపోవడంతో వారి కుటుంబాలకు కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ప్రగాడ సానుభూతి తెలియచేసారు. కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది అన్నారు.

తేమశాతంతో పనిలేకుండా ..
ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-ఉయ్యూరు: ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం తేమ శాతంతో పని లేకుండా ధాన్యంను కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి టి తాతయ్య అన్నారు. కంకిపాడులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సీపీఐ బృందం పరిశీలించింది. ధాన్యం విక్రయించే విషయంలో ప్రభుత్వం కోర్రిలను విధిస్తూ, రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని, ఇప్పటికైనా తేమశాతం విషయంలో సగలింపు ఇవ్వాలని తాతయ్య డిమాండ్ చేశారు. సీపీఐ సీనియర్ నేత మేరుగు విజయ్కుమార్ మాట్లాడుతూ ఆర్బీకె కేంద్రాలలో ఆంక్షలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఇప్పటికైనా ప్రభుత్వతీరు పరిశీలించాలని అన్నారు. ఇందులో నేతలు మున్నంగి నరశింహరావు, బాలస్వామి, పాశం రవికుమార్ పాల్గొన్నారు.

తగ్గుతున్న నేరాల సంఖ్య : ఎస్పీ జాషువా

విశాలాంధ్ర-మచిలీపట్నం : పోలీస్ శాఖ సంయుక్త కృషితోనే నేరాల సంఖ్య గణనీయంగా తగ్గించామని జిల్లా ఎస్పీ జాషువా అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యా లయము లో కృష్ణ జిల్లా పోలీసు వార్షిక సమీక్ష పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గతంలో కంటే ఇప్పుడు కేసుల సంఖ్య భారీగా తగ్గాయని, లోక్ అదాలతో కేసులు పరిష్కారంలో ఆంధ్రప్రదేశ్లో ఈ జిల్లా నే ఫస్ట్ ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దిశ యాప్ డౌన్లోడ్ లో గణనీయంగా మన జిల్లా నే చేసిందన్నారు. 112 వ్యవస్థలను బలోపేతం చేసి ఆపదలో ఉన్నవారికి పోలీస్ సహాయ సహకారాలు తక్షణం అందించడం జరిగిందన్నారు. గత ఏడాది హత్య కేసులో 28 కాగా, ఈ సంవత్సరం 27 మాత్రమేనని ఆయన తెలిపారు.21 సంవత్సరంలో దోపిడీ కేసులు 27 కాగా, ఈ సంవత్సరం మూడేనని ఆయన విన్నవించారు. నాటు సారా అమ్మకాన్ని నిర్మూలించి, ఆధారపడ్డ అమ్మకం దారులకు ప్రత్యన్మాయ జీవనోపాధి కల్పించామన్నారు. రానున్న రోజుల్లో పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి ఫలితాలు సాధిస్తాం అన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆర్బీకేల్లో ధాన్యాన్ని అమ్మాలి : తేజస్వి

విశాలాంధ్ర-గన్నవరం : రైతులు ధాన్యాన్ని రైతు భరోసా ద్వారా అమ్ముకోవలని దాని వల్ల రైతుకు భద్రత ఉంటుందని గన్నవరం వ్యవసాయ శాఖ అధికారిని ఎన్ ఎల్ తేజస్వి తెలిపారు. గురువారం మండలంలోని ముస్తాబద్ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులుపండించిన ప్రతి దాన్యంగింజను ప్రభుత్వంకొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పీఏసీఎస్ అధ్యక్షులు మెడసాని శ్రీనివాస రావుచౌదరి ,రైతుల యాగంటి రవింద్ర, గుంటూరు దుర్గ ప్రసాద్, రైతులు వ్యవసాయ శాఖ సంచారుకులు పాల్గొన్నారు.

గన్నవరం విమానాశ్రయంలో ఫాస్ట్ ట్రాగ్ సేవలు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం విమానాశ్రయంలో ఆధునీకరణ టెక్నాలజీలో ఫస్ట్ ట్రగ్ సేవలను విమానాశ్రయ ఇంఛార్జి డైరెక్టర్ పివి. రామారావు చేతుల మీదుగా ప్రారంభించారు. భారతీయ విమానాశ్రయాల్లో ఫాస్ట్ ట్రాక్ టోల్ ప్లాజా సేవలు తొలి సారిగా గన్నవరం విమానాశ్రయంలో ప్రారంభించారు. విమానాశ్రయ ఏసిపిలు వెంకట రత్నం, సిఆర్పిఎఫ్ పి. సత్యం, పలువురు విమానాశ్రయ అధికారులు పాల్గొన్నారు.

సిప్ పరీక్షలో సిద్ధార్థ చిన్నారుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ : అబాకస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సిప్ (గణితంలో వేగవంతమైన గణన) పరీక్షలో మొగల్రాజపురం వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 43 మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో వారు జాతీయస్థాయిలో పరీక్ష వ్రాయుటకు అర్హత పొందారు. ఈ సందర్భంగా పాఠశాల సంచాలకులు ఎం.సీతారామయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు , సి.హెచ్ జయలక్ష్మి జాతీయస్థాయిలో ఎంపికైన 43మంది విద్యార్థులను అభినందించి, ప్రశంసా పత్రాలను, పతకాలను అందజేశారు.

పాలక మండల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికి అవసరమని,ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడాలని మూడా చైర్మన్ బొర్ర వెంకట దుర్గా భవాని అన్నారు. గురువారం బచ్చుపేట లో చేసియున్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారము జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ దేవుడికి సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతం అని, అలాగే బాధ్యతలు చేపట్టిన తర్వాత అందరు బాధ్యతగా మెలిగి ముందుకు సాగాలని, మన ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరికి తెలిసేలా చూసుకోవాల్సిన ధర్మం అందరిపై ఉన్నదని ఆమె తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా మాట్లాడుతూ ఈ ఆలయం విశిష్టత ఎంతో గొప్పదని దేవాలయంలో అనేకమంది వివాహాలు జరిగినాయాన్ని వారందరూ సుఖసంతోషాలతో ఉన్నారని ఆయన అన్నారు. చైర్మన్ గా వంశపారంపర్య ధర్మకర్త అయిన ముత్తేవి రవికాంత్, సభ్యులుగా అన్నంభొట్ల బ్రహ్మానంద శాస్త్రి, పూర రామాంజనేయులు, సిగిరెడ్డి వెంకట ఉషారాణి, దాసరి జానకి భాయ్, తూము వెంకట లక్ష్మణ రావు, చీపురుపల్లి తిరుమల, చిమ్మిలి నాగ వెంకట శ్రీదేవి, దోనే రాధాభాయి, ఎక్స్ అఫిషియో మెంబర్ గా అర్చకులు ముత్తేవి సీతా రామాంజనేయ ప్రసాద్ లచే మచిలీపట్నం డివిజన్ ఇన్స్పెక్టర్ కాగ్గా శ్రీనివాసరావు నూతన ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులచే ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ లంక సూరిబాబు, బొర్ర విటల్, గాజుల భగవాన్, ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లం సూర్య చక్రధర రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారులను ఆశ్రయించొద్దు

విశాలాంధ్ర-కూచిపూడి : రైతులు వడ్డీ వ్యాపారస్తు లను ఆశ్రయించి అధిక వడ్డీలపై అప్పుచేసి వ్యవసాయం చేసి అప్పుల ఊబిలో కోరుకుపోవద్దని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు హితవుపలికారు. మొవ్వ మండలం లోని మొవ్వపాలెంలో రూ.30 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘ భవనాన్ని, గోదాము లను ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక రాములతో కలిసి గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ ఈ మూడు న్నర సంవత్సరాలలో ఏ ముఖ్యమంత్రి చేయలేని అభివృద్ధిని జగన్మోహన్రెడ్డి చేసి అన్ని వర్గాల ప్రజలకు అండగానిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీటీసీ సమ్మెట ఆంజనేయులు, సర్పంచులు చలమలశెట్టి శివకుమారి (మొవ్వ పాలెం), వేములమడ సీతారామయ్య (వేములమడ), పిఎసిఎస్ అధ్యక్షుడు చలమల శెట్టి బ్రహ్మయ్య, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి సుధా ప్రవీణ్, కేడీసీసీ బ్యాంక్ మొవ్వ శాఖమేనేజర్ నంబూరు సత్యనారాయణ, పిఎసిఎస్ సీఈవో వడ్డే జగదీష్, మండల శాఖ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, నాయకులు చలమలశెట్టి సాంబశివరావు, కూచిపూడి, మొవ్వ, కోసూరు, కాజ, పిఎసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

తెంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గన్నవరం : డా పిన్నమనేని సిద్దార్థ హాస్పటల్ ఆధ్వర్యంలో తేంపల్లిలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పాల్గొన్న గన్నవరం జపిటిసి అన్నవరపు ఎలిజా బెత్ రాణి మాట్లాడుతూ నేడు పేద ప్రజలు తీసుకుంటున్న ఆహారంలో సరైన పోషక విలువలు లేక తరుచూ జబ్బులకు గురవుతున్నారని అన్నారు. ఈ. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలుసు శిరీష , వైఎస్సార్ పార్టీ నాయుకులు కొలుసు కిరణ్ ఉపాధ్యాయులు,ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ జోనల్ సెక్రటరీగా పాపారావు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ సెక్రెటరీగా జి.పాపారావు తిరిగి ఎన్నిక అయ్యారు. ఈనెల 27వ తేదీన గుంతకల్లో ఎన్నికలు నిర్వహించారు అందులో జోనల్ అధ్యక్షులుగా ఏ.ఇబ్రహీం, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఏ.ఆర్.రాజశేఖర్, జోనల్ సెక్రెటరీగా జి. పాపారావు అడిషనల్ జోనల్ సెక్రెటరీ ఎస్.మంత్రి నాయక్, జోనల్ కోశాధికారి కె.నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోనల్ స్థాయిలో ఎస్సీ, ఎస్టీ రైల్వే ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు రైల్వేలో అప రిస్కృతంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.అనంతరం వారిని గుంతకల్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఊరేగిస్తూ బాణాసంచి కాల్చారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఇండియన్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అండ్ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో జిల్లా కోర్టు సెంటర్లోని సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న కేఎల్ గ్రాండ్లో విజయవాడ ప్రముఖ మల్టీ స్పెషాలిటీ టాప్ స్టార్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో జిల్లాలో ఉంటున్న గ్రామీణ పట్టణ మురికివాడల్లో వైద్య సహాయం అందిస్తున్న గ్రామీణ వైద్యులకు సీజనల్ డిసీజెస్, గుండెకు సంబంధించిన వ్యాధులు కొవిడ్ బారిన పడకుండా ఇమ్యూనిటీ డెవలప్మెంట్ శారీరక నిర్మాణం గురించి గ్రామీణ వైద్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాప్ స్టార్ హాస్పటల్ అధినేత శ్రీనివాస్ తాతినేని, డాక్టర్ షణ్ముఖ(జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ ఆర్థోపెడిషియన్)వీరు శరీరంలో

కూచిపూడిలో గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీ స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-కూచిపూడి : తపాలా శాఖ తాజాగా ప్రవేశపెట్టిన సురక్షకావాడ 399 రూపాయలకే?.10 లక్షల ప్రమాద బీమా పథకం స్పెషల్ డ్రైవ్ ను కూచిపూడి సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోగురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మంది పాలసీదారులను సభ్యులుగా చేర్చారు. పామర్రు పోస్టల్ ఇన్స్పెక్టర్ నిత్యానంద సింగ్ పర్యవేక్షణలో పోస్ట్ మాస్టర్ బాణావతు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖ తాజాగా ప్రవేశపెట్టిన ఈ బీమా పథకంను 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు కలిగిన వారు రూ.399లనుచెల్లించి వినియోగించుకోవాలన్నారు. పాలసీ దారుడు ఆధార్ కార్డు నెంబరు, బయోమెట్రిక్ వేలిముద్ర వేసి పాలసీ సొమ్ము చెల్లించాలని సూచించారు. 399లు చెల్లించి భీమా పొందితే సంవత్సర కాలంలో జరిగే ఏప్రమాదంలో ఫది రకాల బెనిఫిట్స్ లభిస్తాయని పేర్కొంటూ పాలసీ చేయాలనుకున్న వ్యక్తులు సమీప పోస్ట్ ఆఫీస్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్ట్మాన్లు కే.వీ.ఎన్. శివయ్య (కూచిపూడి), జి రాము (పెదపూడి), స్థానిక గ్రంథాలయ పాలకులు వైవి ఫణి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. మొవ్వ, పెదసనగల్లు, కాజ, నిడుమోలు సబ్ పోస్ట్ ఆఫీస్ లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సంక్షేమంతో మార్పులకు శ్రీకారం : జెడ్పీ ఛైర్పర్సన్ హారిక

విశాలాంధ్ర-చల్లపల్లి : రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో ఎన్నో మార్పులకు ముఖ్యమంత్రి జగన్ శ్రీకారం చుట్టారనీ, పేదల విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్నారని కృష్ణా జిల్లా జడ్పీచైర్పర్సన్ ఉప్పాల హారిక తెలిపారు. చల్లపల్లి జడ్పీ హైస్కూల్లో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావుతో కలిసి 11 పాఠశాలలకు చెందిన 367 మంది విద్యార్థులకు ట్యాబ్లను, స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, ఎంపీటీసీలు మోపిదేవి ద్వారకానాథ్, షాహేదా బేగం, ఎంఈఓ కె.రాజ్కుమార్, హెచ్ఎం అనంత పద్మనాభరావు పాల్గొన్నారు.

పెదపూడి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎండీఓ

విశాలాంధ్ర-కూచిపూడి : పెదపూడి సచివాలయంలో గల రైతు భరోసా కేంద్రాన్ని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎం.డి.ఓ. జి. సుధా ప్రవీణ్ గురువారం తనిఖీ చేశారు. ఆ కేంద్రాలలో గల గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఎం శ్రావణి, కొనుగోలు కేంద్రం సాంకేతిక సహాయకుడు బెజవాడ రాజేష్ ద్వారా వీటికి సంబంధించిన వివరాలను సేకరించారు. ధాన్యం కొనుగోలు ఆశించినంత స్థాయిలో జరగటం లేదనే అభిప్రాయాన్ని వ్యక్తపరచగా ఇప్పటివరకు 21 మంది రైతులు మాత్రమే వచ్చారని, రైతులు పూర్తిస్థాయిలో కుప్పలు నూర్చటం ప్రారంభించలేదని జనవరి నెలలో అధికంగాకుప్పలు నూర్చడం జరుగుతాయని అప్పటినుంచి కొనుగోలు ముమ్మరం అయ్యే అవకాశం ఉంటుందని సిబ్బంది తెలిపారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఆర్టీసీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : అందరికీ ఆర్టీసీ ప్రయాణం క్షేమదాయకమని విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం మచిలీపట్టణం డిపో కు విచ్చేసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భముగా కృష్ణ జిల్లా లోని వివిధ డిపోలనుండి నడపబడు స్పెషల్ బస్సుల వివరములురాను పోను టిక్కెట్లు తీసుకొనే ప్రయాణీకులకు సంస్థ కల్పిస్తున్న రాయితీల గురించి ఆయన వివరించారు. కృష్ణా జిల్లా లోని బస్సు స్టేషన్ ల యొక్క అభివృద్ధి కొరకు సంస్థ చేపట్టిన కార్యక్రమములు , ఇతర విషయములు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ప్రజలకు అనేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, కృష్ణాజిల్లా కి43 నూతన బస్సులను ఏర్పాటు చేశామని, త్వరలో ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. కొత్త సాంకేతిక సామర్థ్యాన్ని ఆర్టీసీ పెంపొందించుకుంటుందని, గ్రామీణ ప్రాంతాలలో కూడా ఆర్టీసీ బస్సు లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రత్యేకంగా శివరాత్రి కార్తీక మాసాలలో ప్రయాణికులకు సౌకర్యార్థం ఎక్కువ బస్సులు నడపడానికి ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఆర్టీసీని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సమావేశంలో డి పి టి ఓ గద్దె నాగేశ్వరరావు, డిపో మేనేజర్ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ముఠా మేస్త్రి మృతి

విశాలాంధ్ర-చల్లపల్లి : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముఠామేస్త్రి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందాడు. చల్లపల్లి ఏఎస్ఐ ఆర్.లక్ష్మణరాజు తెలిపిన వివరాల ప్రకారం, చల్లపల్లి నారాయణరావు నగర్కు చెందిన ముఠా మేస్త్రి మార్గాని వీరేశ్వర రావు (64) పాడిగేదెలను పోషిస్తూ పాలు విక్రయిస్తుంటాడు. ఈనెల 24వతేదీ ఉదయం బస్టాండ్వైపు నుంచి పాలుపోసి సైకిల్పై తిరిగి వస్తుండగా, చల్లపల్లి సెంటరువైపు నుంచీ బస్టాండ్వైపు వెళుతున్న బైక్ పొట్టి శ్రీరాములు వీధి ఎదురుగా ప్రధాన రహదారిపై ఢీకొంది. సైకిల్ను బైక్ ఢీకొనటంతో ఎగిరిపడిన వీరేశ్వరరావు తలకు, కంటికి తీవ్రగాయమైంది. విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. వీఆర్వో చల్లపల్లి ప్రసాద్ శవపంచనామా నిర్వహించగా, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని చల్లపల్లి తీసుకువచ్చారు. కుమారుడు శివప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ లక్ష్మణరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారులకు భోజనం రుచి గా చేయండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం మెను ప్రకారం పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించాలని జడ్పిటిసి యేనుగు వెంకట రమణ కుమారి సూచించారు .గురువారం కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని జడ్పిటిసి యేనుగు వెంకట రమణ కుమారి వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెను ప్రకారం భోజనం అందుతున్నాయన విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. కూడేరు సర్పంచ్ వీర్ల నాగరాజు వైస్ ఎంపీపీ కొడమం చిలి మహేష్ కొడాలి రాంబాబు వైసిపి నాయకులు యేనుగ మస్తానావు పాల్గొన్నారు.

ఇంటింటికి కుళాయి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-పమిడిముక్కల: తాడంకి గ్రామ పరిధిలోని పండరీపురం లో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి కి బోరు వేసే కార్యక్రమం ప్రారంభించనట్లు సర్పంచ్ జంపాన ధనలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ రూ.6.5 లక్షలతో బోరు వేసే కార్యక్రమం చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యేనుగు వెంకట రమణ కుమారి ఎంపీటీసీ కె. శ్రీలక్ష్మి వైసిపి నాయకులు యేనుగ మస్తాన్రావు పాల్గొన్నారు.

మండలి పరామర్శ

విశాలాంధ్ర-చల్లపల్లి : గుండె సంబంధిత సమస్యలతో ఆసుపత్రిలో చికిత్సపొంది డిశ్చార్జ్ అయిన టీఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రావి చిట్టిబాబును మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ఆయన తనయుడు మండలి వెంకట్రామ్ (రాజా), అల్లుడు శీలం అశ్విన్లు గురువారం పరామర్శించారు.

మండల కేంద్రాన్ని మార్చటం
ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడమే

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-వీరులపాడు: 36 సంవత్సరాల నుండి మండల కేంద్రంగా కొనసాగుతున్న వీరులపాడును కాదని జుజ్జూరు గ్రామానికి మార్చటం ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడమేనని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. 14 రోజులుగా మండల కేంద్రం తరలింపునకు వ్యతిరేకంగా వీరులపాడునే యధావిధిగా మండల కేంద్రంగా కొనసాగించాలని అన్ని పక్షాలతో ఏర్పడిన మండల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వీరులపాడు గ్రామంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్ కోటేశ్వరరావు గురువారం సందర్శించారు. అనంతరం సిహెచ్ కోటేశ్వరరావు మండల కేంద్రం మార్పునకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి సీపీఐ జిల్లా తరఫున తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరులపాడు అనాదిగా సీపీఐకి గట్టిపట్టున్న బలమైన కేంద్రమని, సీపీఐ అండతోనే ఏ పార్టీ అయినా ఎమ్మెల్యేగా గెలుస్తూ ఉన్నారని, గత ఎన్నికలోనూ ఇదే జరిగిందని, కానీ ఇప్పుడు మండల కేంద్రాన్ని మార్చటంలో ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు దాగి ఉన్నాయోనని ప్రజలకు చెప్పుకుంటున్నారని అన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ వైద్యశాల, పశు వైద్యశాల, తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, వ్యవసాయాధికారి కార్యాలయం, గ్రంథాలయం, పోలీస్ క్వార్టర్స్, సబ్‌స్టేషన్, మూడు అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయం, సొసైటీ గిడ్డంగులు, బస్టాండ్, ప్రభుత్వ హాస్టల్, చౌటపల్లి రోడ్డు తదితర ప్రభుత్వ అవసరాలకు అధికారులు అడిగిన వెంటనే స్వచ్ఛందంగా రైతులు ముందుకు వచ్చి ఎ.17-42 సెంటు ఉచితంగా దానం చేయడంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించటం ఇక్కడి రైతుల గొప్పతనమని అన్నారు. మా వీరులపాడు అభివృద్ధి చెందాలని ఆశతోనే ఈ సహాయాన్ని అందిస్తే 36 సంవత్సరాల తర్వాత మాకే అన్యాయం తలపెట్టడం న్యాయమా? అని కొందరు రైతులు తన వద్ద ఆవేదన చెందినట్లు సిహెచ్ కోటేశ్వరరావు తెలిపారు. 1962 నుండి ఈ ఒక్కదఫా మినహా అన్నిసార్లు సీపీఐ అభ్యర్థి సర్పంచిగా గెలుస్తూ వీరులపాడు గ్రామాన్ని అభివృద్ధి పంథాలో నడిపించడం కూడా చారిత్రక సత్యమని, ఒక దఫా ఎంపీపీగా సీపీఐ అభ్యర్థే బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం ఈ ప్రాంత వామపక్షాలకు అభ్యుదయశక్తులకున్న బలాన్ని రుజువు చేసిందని కోటేశ్వరరావు తెలిపారు. ప్రజలలో అసంతృప్తి, అసహనం రాకముందే ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని ప్రాంతీయ తత్వాలను ప్రేరేపించకుండా యధావిధిగా మండల కేంద్రాన్ని కొనసాగించాలని కోటేశ్వరరావు పాలకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ సహాయ కార్యదర్శి అంబోజి శివాజీ, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు అబ్దుల్లా, నాగులు మద్దతు తెలుపుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వట్టికొండ చంద్రమోహన్, వాసిరెడ్డి రాధాకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు. 14 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో గురువారం కోట నరసింహారావు (నరసయ్య), గురుజాల కిషోర్, దొడ్డపనేని మోహన్‌రావు, రంగారావు, కొండవీటి శ్రీనివాసరావు, కర్నాటి రవికిరణ్, బట్టా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-తిరువూరు: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తిరువూరు స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ బి. గురువయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీనిధి జూనియర్ కాలేజీ లోని విద్యర్థులకు మత్తు పదార్థాలు, వాటి వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై విద్యర్థులకు అవగాహనా కల్పించారు. డ్రగ్స్ వాడకం వల్ల బంగారం లాంటి భవిష్యత్ అంధకారం అవుతుందని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదివి, తల్లి దండ్రులు, విద్య నేర్పిన అధ్యాపకులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్సై శివ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

అంతుచిక్కని వైరస్‌తో నష్టపోయిన
మిరప రైతులను ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-ఎ కొండూరు : నల్లనల్లి తామర పురుగు పేను బంక తదితర అంతుచిక్కని తెగుళ్లతో మిరప పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులను వెంటనే ఆదుకోవాలని రైతుసంఘం డిమాండ్ చేసింది. మండలంలోని గురువారం ఎ కొండూరు అడ్డరోడ్డు మత్రియ తండా రామచంద్రాపురం తదితర గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధుల బృందం విస్తృత పర్యటన చేపట్టింది. మిరప పంటపై నష్టపోయిన రైతాంగాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధుల బృందం పరామర్శించింది. మండలంలోని అత్యధికంగా 3400 ఎకరాల్లో మిరప పంటసాగు చేస్తున్నారని, ఈ వైరస్‌తో మిరప పంట 90 శాతం పూర్తిగా దెబ్బతిన్నదని, రైతులు రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధులకు వారి బాధను వెళ్ళ పోసుకున్నారు. మూడు నెలల నుండి మండలంలో మిర్చి పంటపై తెగుళ్లతో మిర్చి రైతు అల్లాడుతుంటే, ఉద్యానవన శాఖ అధికారులు మిర్చిపంటపై కన్నెత్తైనా చూడకుండా వ్యవహరిస్తున్నారని రైతులు ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మండలంలో మిర్చిసాగు చేస్తున్న రైతులు సగానికి పైగా కౌలు రైతులే ఉన్నారు. ఎకరానికి రూ.20 వేలు కౌలు చెల్లించి మరో రూ.లక్ష పంటకు పెట్టుబడి పెట్టి సాగుచేస్తే, చేతికిపంట అంది వచ్చే సమయానికి వైరస్‌తో పూర్తిగా నష్టపోయారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి జమలయ్యతో రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మిర్చి సాగుచేస్తున్న ప్రతిరైతుకు ఒక ఎకరానికి రూ.1 లక్ష చొప్పున పంట నష్టపరిహారం అందజేయాలని, అదే విధంగా పురుగుమందుల విషయంలో ప్రభుత్వ అధికారులు నిఘా కొరవడంతో ఏ పురుగు మందులు కొట్టాలో తెలియని పరిస్థితుల్లో ఉండి పురుగుమందుల దుకాణదారులు ఏ మందునైతే ఇస్తారో ఆ మందుని పిచికారి చేసి తీవ్రనష్టాన్ని చవిచూస్తున్నారని ఆయన అన్నారు. అనుమతులు లేని కొన్ని బయో కంపెనీలు అమాయక రైతాంగానికి ఈ పురుగుమందులను అంటగట్టి వ్యాపారస్తులు తమ జేబులో నింపుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ వ్యాపారస్తులు రైతులకు నకిలీ పురుగు మందులు అంటగడుతుంటే మండలంలో ఉన్న ప్రభుత్వ అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన సూటిగా అధికారులను ప్రశ్నించారు.

ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా రైతు సంఘం కార్యదర్శి మల్నీడి యలమందరావు మాట్లాడుతూ మండలంలో నష్టపోయిన మిర్చి పంటను వెంటనే అధికారులు ఆర్బికే కేంద్రాల ద్వారా ఎనుమురేషన్ చేయించి నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన మిర్చి రైతులకు నష్టపరిహారాన్ని అందజేయాలని కోరారు. శాస్త్రవేత్తల బృందంతో అసలు ఈ మిర్చి పంటకు ఈ వైరస్ తెగుళ్ల ఎందుకు వస్తుందో మూలాలను కనుగొని మిర్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, తిరువూరు నియోజకవర్గ రైతు సంఘం మండల కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు షేక్ యాసిన్, అజ్మీర హరిబాబు, బోడ రాములు, పంబి మోహనరావు, కొప్పాల తిరుపతయ్య, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, అధికారుల సమన్వయంతో
జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి మెరుగైన సేవలందించి, అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఏపిఎన్‌జివో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా విజయ వాడ నగరశాఖ నూతన సంవత్సర క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ డిల్లీరావు గురువారం ఆయన కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ను అభివృద్ధి పదంలో అగ్రగామిక నిలపడంలో ఉద్యోగుల సహకారం ఎంతో కీలమైన దన్నారు. జిల్లా యంత్రాంగం ఉద్యోగులకు అప్పగించిన లక్ష్యాలను సాధించడంలో మరింత కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంలో ఉద్యోగులు సహకారం ఎంతో అవసరమన్నారు. పారదర్శకమైన సేవలను అందించి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేదామని జిల్లా కలెక్టర్ కోరారు.ఏపిఎన్‌జివో జిల్లా అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడంలో జిల్లాకు చెందిన ఉద్యోగులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.దైనందిక విధులతో పాటు జిల్లా యంత్రాంగం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్దంగా ఉంటారన్నారు.ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు ఉద్యోగులుగా తమ వంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎన్‌జివో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యండి ఇక్బాల్, కార్యవర్గ సభ్యులు పి.రమేష్, బి.సతీష్ కుమార్, యం రాజుబాబు,జి.రామకృష్ణ, డి.విశ్వనాథ్, సిహెచ్ దీలిప్‌కుమార్, డివి రమణ,వై రవి, నగర కార్యవర్గ సభ్యులు సిహెచ్. శ్రీరామ్, కె.సంపత్‌కుమార్, నజీర్‌ఉద్దీన్, వి.వి.ప్రసాద్, రాజా చౌదరి, కాశీమ్, సిహెచ్ వి.ప్రసాద్, గణేష్, వరప్రసాద్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుల నరసయ్య మృతి

శ్రద్ధాంజలి ఘటించిన నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, 22వ డివిజన్ బ్రాంచ్ కమిటీ సభ్యులు గుంజా వెంకట్రావ్ తండ్రి గుంజా నరసయ్య (87) బుధవారం మృతి చెందారు. ఆయనకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన కుటుంబ సభ్యులందరూ సీపీఐ సభ్యులుగా డివిజన్‌లో పని చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న సీపీఐ నగర నాయకులు భ్రమరాంబపురంలోని నరసయ్య ఆయన నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయంపై పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ నరసయ్య తనతో పాటు ఆయన భార్య, పిల్లలను కూడా పార్టీ చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొనేలా కృషి చేశారని చెప్పారు. 22వ డివిజన్ ప్రాంతంలో పార్టీ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తు చేసుకున్నారు. నరసయ్య కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నరసయ్యకు నివాళులర్పించిన వారిలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, ప్రముఖ న్యాయవాది చలసాని అజయ్‌కుమార్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎం.సాంబశివరావు, సీపీఐ 22వ డివిజన్ కార్యదర్శి ఎం.శివన్నారాయణ, సహాయ కార్యదర్శి కె.కొండ, మాజీ కార్యదర్శి బి.బాపినాయుడు, గోగుల అజయ్, సహార శ్రీను, వైసీపీ నాయకులు తిరుపతిరెడ్డి, మూలి.శ్రీనివాసరెడ్డి, ఎం.వి.రమణ, మహిళా నాయకులు ఎం.ఇందిరా సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

తిరుపతమ్మ సన్నిధిలో మాస్కులు తప్పనిసరి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తిరుపతమ్మ అమ్మవారిని పై అధికారుల ఆదేశాలు ప్రకారం భక్తులు మాస్కు ధరించుకొని దర్శించు కోవాలని ఆలయ ఈఓ లీలాకుమార్, చైర్మన్ ఇంజం కేశవరావులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. మాస్కు లేని వారికి అమ్మ వారిదర్శనం ఉండదని తెలిపారు. భక్తులు మాస్కు ధరించి మాత్రమే దర్శనం కు రావలెను అన్ని విజ్ఞప్తి చేశారు.

విశ్వస్ఫూర్తి గురుదేవుల ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : గురు విశ్వస్ఫూర్తి గురుదేవుల దివ్య ఆశీస్సులతో స్ఫూర్తి కుటుంబం ఆంధ్రప్రదేశ్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక పెనుగంచిప్రోలు కోదండ రామాలయం ఫంక్షన్ హాల్ నందు గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. వడ్డేపల్లి శ్రీనివాసరావు , వేగినేటి గోపాల కృష్ణమూర్తి , ముక్కా సత్యనారాయణ , స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ సభ్యులు శ్రీ పసుపులేటి నారాయణ రావు , జోనల్ ఇంచార్జ్ షేక్ ఖాసిం , వినాయక రావు, రాజేంద్ర ప్రసాద్ పాల్గొని, 2023 కాలెండర్ ను ఆవిష్కరించారు.

పార్టీ అభివృద్ధికి జోసఫ్ కృషి మరువలేనిది: రాయప్ప

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ సీనియర్ సభ్యులు కార్మిక నాయకులు కాళ్ళ జోసెఫ్ కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం ఎంతో శ్రమించారని, ఆయన కృషి మరువలేనిదని సీపీఐ నాయకులు, మాజీ కార్పొరేటర్ బుట్టి రాయప్ప అన్నారు. 34వ డివిజన్ కేదారేశ్వరిపేటలో కాళ్ళ జోసెఫ్ సంస్మరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జోసెఫ్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాయప్ప మాట్లాడుతూ సిమెంట్ ప్యాక్టరీ కార్మికునిగా పని చేశారని తెలిపారు. కార్మిక నాయకుడు కంటెపూడి సుధాకర్ నాయకత్వంలో కార్మికుల హక్కుల సాధనకు పట్టుదలతో శ్రమించారని అనేక మంది కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. జోసెఫ్ హఠాత్తుగా మరణించటం బాధకరం అన్నారు. ఆయన కుటుంబానికి సంతాపాన్ని తెలయజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 34వ డివిజన్ కార్యదర్శి కాళ్ళ, చిన్నప్ప సహాయ కార్యదర్శులు దొడ్డా కుమార్, కాళ్ళ విజయ్, కాళ్ళ ప్రకాశరావు, కాళ్ళ థామస్, కాళ్ళ కోమల్, విజయ్‌రాజ్ మున్సీ, కాళ్ళ రాజు, కాళ్ళ వెలంగణరాజు, జి.ప్రసాద్, సీహెచ్.వెలంగణమ్మ, కాళ్ళ మీనా, బండి యోహాను, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫలితాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి : కలెక్టర్ డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి ఫలితాలలో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటీఎఫ్) ప్రచురించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను కలెక్టర్ స్థానిక కలెక్టర్ కార్యాయలంలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో ఉత్తమ ఫలితాలను సాధించి, జిల్లా అగ్రస్థానంలో నిలిచేందుకు నూతన సంవత్సరం నాంది పలకాలన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగు పర్చేందుకు ప్రణాళికా బద్ధంగా ఉపాధ్యాయులు ముందుకు వెళితే లక్ష్యాలను సాధించగలమన్నారు. ఈ డైరీ ఆవిష్కరణలో యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్పీ మనోహరకుమార్, ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య, గౌరవ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, కార్యదర్శి ఎం.శ్రీనివాస్, అడిట్ కమిటీ మెంబర్ ఏ.గోపాలకృష్ణ, నగర అధ్యక్షులు అనంత్‌కుమార్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లాలో శరవేగంగా భూ సర్వే

డాక్టర్ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా 1050కుపైగా భూ హక్కు పత్రాల పంపిణీ చేయడం జరిగిందని మిగిలినవి కూడా త్వరితగతిన పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సీసీఎల్‌ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్‌కు వివరించారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో రీ సర్వే పనుల ప్రగతిని సీసీఎల్‌ఏ కార్యాలయం నుండి స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ గురువారం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్ స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా రీసర్వే పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. జిల్లాలో 30 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి అయ్యిందని 14 గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్, ల్యాండ్ పార్సిల్ మ్యాప్(ఎల్‌పీఎల్) ప్రింటింగ్ పూర్తి చేశామన్నారు. రీ సర్వేపై మండల స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని 245 గ్రామ సర్వేయర్లకు క్షేత్రస్థాయిలో ఉపయోగపడేలా ప్రాథమిక ఉపకరణాల కిట్లను పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, జిల్లా సర్వే అధికారి కే.సూర్యారావులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

శీలం దుర్గా భవాని, W/o. శీలం బాలకృష్ణారెడ్డికి చెందిన విక్రయ దస్తావేజు నెం. 138/2021 రుకు. లింకు దస్తావేజు నెం. 993/1996 రుగల ఒరిజినల్ లింకు దస్తావేజు ది.24.12.2022 న కస్తూరిబాయి పేట నుండి ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం వైపు జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళుతుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయ ప్రార్థన.

సెల్: 9505761777

మహారాజశ్రీ విజయవాడ 12వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు నందు
I.A.No.254/2022 IN
M.V.O.P.No.261/2021

Between:
మజ్జిగ బాలకృష్ణ - పిటీషనరు
మరియు
1) బొడ్డు అజయ్ బాబు
2) మెసర్సు సువిన్ న్యూట్రీషియన్స్, రిప్రజెంటెడ్ బై యమ్. విజయలక్ష్మి, ఎ.పి.16 యఫ్.యల్ 1122 నెంబరు గల కారు యజమాని, డోర్. నెం. 23-1-10, 1వ అంతస్తు, దాట్లవారి వీధి, బి.ఆర్.టి. యస్ మెయిన్ రోడ్డు, సత్యనారాయణ పురం, విజయవాడ-11
3) యస్.బి.ఐ జనరల్ ఇన్సూరెన్స్, హైదరాబాదువారు
4) రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, లబ్బీపేట, విజయవాడ. - రెస్పాండెంట్లు

పై నెంబరు పిటీషనును, పిటీషనరు ది.07.02.2021న 2వ రెస్పాండెంటు యొక్క కారు ద్వారా తనకు జరిగిన యాక్సిడెంటు గాయాలకు నష్టపరిహారం కోరుచూ దాఖలు చేసిన పిటీషనులో 4వ రెస్పాండెంటు రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, లబ్బీపేట, విజయవాడ వారిని, కేసులో పార్టీగా చేర్చమని కోర్టువారిని కోరుచూ దాఖలు చేసినారు. కావున పై నెంబరు పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన కారు యజమాని మెసర్సు సువిన్ న్యూట్రీషియన్స్, రిప్రజెంటెడ్ బై యమ్.విజయలక్ష్మి అనువారికి అభ్యంతరములు ఏమైనా వున్నయెడల ది.06.01.2023న ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఎదుట హాజరై తెలుపవలయును. లేనియెడల మీ పరోక్షములో శ్రీ కోర్టువారు పై నెంబరు పిటీషనును తీర్మానము చేయుదురు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వై.వి.రామకృష్ణ
షేక్ హనీఫ్
ఎ.సంతోష్ కుమార్
అడ్వకేట్స్, లబ్బీపేట, విజయవాడ-10.
సెల్ నెం. 9849303226

రాజీవ్‌గాంధీ పార్క్‌ను పరిశీలించిన వీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాజీవ్‌గాంధీ పార్కులో అభివృద్ధి పనుల పురోగతిని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ ఆవరణలో మిగిలినపోయిన చిన్న చిన్న పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. పార్కులో వాటర్ ఫౌంటెన్ చుట్టూ నిలిచిన మురుగు నీటిని శుభ్రం చేయాలని, పార్కులో అక్కడక్కడ ఉన్న పిచ్చి గడ్డిని శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి, అసిస్టెంట్ ఇంజనీర్ పుల్లారావు, పార్క్ సూపర్ వైజర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం తనిఖీ.

విశాలాంధ్ర-గంపలగూడెం : స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్నం భోజన పథకాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల. పిచ్చిరెడ్డి, విద్యాశాఖ అధికారి బి. సోమ సేకర నాయక్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐలూరి. బుద్ధారెడ్డి పాల్గొన్నారు.

మోతాదుకు మించి పురుగుమందులు వాడొద్దు : ఏడీఏ కెన్నడి

విశాలాంధ్ర-తిరువూరు: పంటలపై వచ్చే తెగుళ్ళ నివారణకు మోతాదుకు మించి పురుగుమందులు వాడితే అనర్థాలు కలుగుతాయని తిరువూరు సహాయ వ్యవసాయ సంచాలకులు జీ కెనడి సూచించారు. మండలంలోని మునుకుళ్ళలో గురువారం పొలంబడి కార్యక్రమం జరిగింది. పంటలను ఆశించే తెగుళ్ల వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ రైతులకు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిదశలో క్రిమి సంహారకులు వాడితే శత్రు పురుగులతో పాటు మిత్ర పురుగులు కూడా నాశనం అవుతాయని, ఇది పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. వరి నాట్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సస్యరక్షణ చర్యలను తెలియజేశారు. ఏవో పద్మ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. అనంతరం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, పంటల సాగు వివరాలను రైతులకు వివరించాలని కెన్నడి సూచించారు

మహిళల రక్షణకు పటిష్టమైన నిఘా : సీఐ భీమరాజు

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు పట్టణంలో మహిళలు, విద్యార్థినులు, యువతల సంరక్షణకు పటిష్ట నిఘా కల్పిస్తున్నట్లు తిరువూరు సిఐ భీమరాజు తెలిపారు. గురువారం పట్టణంలో కళాశాలలు, పాఠశాలలు, బస్టాండ్ సెంటర్, రద్దీగా ఉండే ప్రధాన కూడళ్ళలో మహిళలకు, విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలను పోలీసులు నిర్వహించారు. ఆకతాయిలు వేధించినా, ఇబ్బంది పెట్టిన వెంటనే హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలని సిఐ సూచించారు. నిరంతరం తమ సిబ్బంది ప్రత్యేక వాహనాలతో పట్టణంలో సంచరిస్తున్నారని, ఎటువంటి సహాయం అవసరమైన ఫోన్ చేయవచ్చునని సిఐ కోరారు. సెక్టార్ -1 ఎస్సై దుర్గా ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్యాబ్ లను పంపిణీ చేసిన ఎంపీపీ

విశాలాంధ్ర- కంచికచర్ల: పెండ్యాల జెడ్పీ పాఠశాలలో 8 వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్ లను ఎంపీపీ షేక్ మలక్ బషీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యాభివృద్ధికి రూ.55 వేల కోట్లు ఖర్చు చేయడమే కాకుండా నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే క్రమంలో భాగంగా 8 వ తరగతికి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ లు ప్రభుత్వం అందిస్తుందని, పాఠశాల స్థాయి నుంచి కమ్యూనికేషన్స్ స్కిల్స్ అందించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్‌మిషన్‌పై అవగాహన

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : జల జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పెనుగంచిప్రోలు గ్రామంలో గురువారం గ్రామ కార్యాచరణ ప్రణాళిక తయారీ గురించి నీరు పారిశుద్ధ్య కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ వేల్పుల పద్మకుమారి పర్యవేక్షణ లో గ్రామ సామాజిక చిత్రపటం, నీటి వనరుల పటాలు మరియు సీజనల్ పంటల, పటాలు, గ్రామ భౌగోళిక అంశాలు, ప్రాథమిక డేటా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ హార్ట్ అమల సంస్థ జిల్లా ప్రాజెక్టు పర్యవేక్షణ కేంద్రం వారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి , గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.శ్యామ్ కుమార్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ గ్రామీణ నీటి పారిశుద్ధ్య కమిటీ సభ్యులు, సమక్షంలో తాగునీటి భద్రత సహభాగ గ్రామీణ అధ్యయనం చేపట్టి ప్రతి ఇంటికి నీరు ఇచ్చే కార్యక్రమంలో పనులు అంచనా వ్యయ పట్టిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్స్ జి. రామకృష్ణ ఎం నాగేశ్వరావు, హార్ట్ ఐఎస్ఏ సంస్థ కోఆర్డినేటర్ మోదుగు శివరావు, లక్ష్మి హారిక, లక్ష్మణరావు, వైస్సార్ క్రాంతి పదం వారు,అంగన్వాడీ టీచర్స్,సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లకు జరిమానా

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట పంచాయతీలో అనుమతులు లేకుండా మట్టి తరలిస్తూ పట్టుబడిన ట్రాక్టర్లకు గురువారం అధికారులు జరిమానా విధించారు. రెడ్డిగూడెం మండలం మద్దులపర్వ నుంచి విస్సన్నపేటలో నిర్మాణంలో ఉన్న ఒక ఇంటికి మట్టి తరలిస్తూ రెండు ట్రాక్టర్లు పట్టుబడిన విషయం పాఠకులకు తెలిసిందే. వీటికి ఒక్కొక్క ట్రాక్టర్‌కు రూ.5వేలు చొప్పున జరిమానా విధించినట్లు ఆర్ఐ వెంకట్ తెలిపారు.

వైసీపీ గెలుపు దిశగా కృషి చేయండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: సీఎం జగన్ నిర్దేశించిన ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామంలో నూతనంగా నియమితులైన వైసీపీ వార్డు, సచివాలయ కోఆర్డినేటర్లు, వాలంటీర్లు తమవంతుగా రానున్న ఎన్నికల్లో వైసీపీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కె.రక్షణనిధి అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపంలో వలంటీర్లు, కోఆర్డినేటర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచి ఎస్.నాగమల్లేశ్వరి, భూక్యా రాణి పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ చేసిన జెడ్పీటీసీ నాగమణి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ వూట్ల నాగమణి హాజరై 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణ చేశారు. ఎంఆర్‌ఓ లక్ష్మి కళ్యాణి, ఎంపిడిఓ ప్రసాద్, హెచ్ఎం జలజ, మండల వైసిపి అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం పద్మ, చైర్మన్ వెంకటనర్సు, నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ నరెడ్ల కిషోర్, పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని హరి, మాజీ సొసైటీ అధ్యక్షులు కొల్లా రఘు రామయ్య , మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దేరంగుల శ్రీను.ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవా హైక్రాస్ ధరలు ప్రకటించిన టయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న తమ నూతన ఇన్నోవా హైక్రాస్ ధరలను టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకెఎం) వెల్లడించారు. టయోటా విడుదల చేసిన ఈ నూతన వాహనం 18,30,000 రూపాయల నుంచి 28,97,000 రూపాయలు (ఎక్స్‌షోరూమ్)లో లభిస్తుంది. టయోటా ఈ సరికొత్త కారును నవంబర్ 2022న విడుదల చేయడంతో పాటుగా బుకింగ్స్ కూడా ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని గ్రేడ్‌లకూ భారతదేశ వ్యాప్తంగా ఒకే ధరలు వర్తిస్తాయని, ప్లాటినమ్ పెరల్ వైట్ కలర్‌కు అదనపు ప్రీమియం వర్తిస్తుందని టీకెఎం సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు.

వెలంపల్లిపై అసత్య ఆరోపణలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీలు కొందరితో కుమ్మక్కై ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని స్థల యజమాని కాసుల వెంకట శ్రీనివాసరావు స్పష్టం చేశారు. క్రాంబేరోడ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అండ కబ్జాకాండ పేరుతో ఒక దినపత్రికలో వచ్చిన వార్త కథనాన్ని ఆయన తీవ్రంగా తీవ్రంగా ఖండించారు. కబ్జాపేరుతో వస్తున్న ఆరోపణలకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ స్థలానికి శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ కు ఏ విధమైన సంబంధం లేదని ఆయనను రాజకీయంగా ఎదుర్కోలేక కబ్జాదారులకు అండగా ఉంటున్నారని అసత్య ఆరోపణలు అసత్య కథనాలు రాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో స్థల యజమానులు కాసుల వెంకటనారాయణ, కాసుల వెంకట శ్రీనివాసరావు, కాసుల బ్రహ్మేంద్ర కుమార్, కాసుల నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఒన్ ఫర్ అవర్ ప్లానెట్' ప్రారంభించిన పెర్నార్డ్ రికార్డ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : వైన్ అండ్ స్పిరిట్స్ పరిశ్రమలో అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన పెర్నార్డ్ రికార్డ్ ఇండియా (పీఆర్ఎస్ఐ), పరిశ్రమలో మొట్టమొదటిసారిగా ఒన్ ఫర్ అవర్ ప్లానెట్ కార్యక్రమం ప్రారంభినట్లు పెర్నార్డ్ రికార్డ్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, రంజిత్ ఓక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తమ వాల్యూ చైన్ వ్యాప్తంగా అంటే గింజ మొదలు గ్లాస్ వరకూ ప్రతి దశలోనూ తమ కార్బన్ పుట్ ప్రింట్ను తగ్గించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. పెర్నార్డ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ కార్తీక్ మోహీంద్రా మాట్లాడుతూ ఈ ప్రపంచం ఇప్పుడు నూతన యుగపు సస్టెయినబిలిటీ వైపు పయనిస్తుందన్నారు. పర్యావరణ స్పృహ కలిగిన వినియోగదారుల అవసరాలు తాము తీరుస్తున్నామన్నారు. ఈ ప్రచారం ద్వారా తాము కేవలం పర్యావరణ స్పృహ కలిగిన కొనుగోలు నిర్ణయాలకు స్ఫూర్తినందించడం మాత్రమే కాదు, ఈ మహోన్నత లక్ష్యాన్ని విజయవంతం చేసేలా ప్రేరేపించడం, తమకు సహాయపడేలా చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామన్నామని వివరించారు.

లక్కీ ఫ్యాషన్స్ ప్రారంభించిన సినీ హీరోయిన్ మృణాల్ టాకూర్

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : సీతారామం ఫేం హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విజయవాడలో సందడి చేసింది. బందర్ రోడ్డు లో నూతనంగా లక్కీ షాపింగ్ మాల్ ను ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, సీతారామం మూవీ హీరోయిన్ మృణాల్ ఠాకూర్, మాజీ ఎంపీ గోకరాజు గంగ రాజు, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి, వైస్సార్సీపీ తూర్పు ఇంచార్జి దేవినేని అవినాష్ లు పాల్గొన్నారు. విజయవాడ లాంటి మహా నగరం లో లక్కీ షాపింగ్ మాల్ వస్త్ర సముదయాన్ని ఏర్పాటు చేసిన లక్కీ షాపింగ్ మాల్ యాజమాన్యం శ్రీనివాస్, రత్తయ్య, స్వామి లను అభినందించారు. విశాఖ నగరంలో లక్కీ షాపింగ్ మాల్ తో ట్రెండ్ సృష్టించిన యాజమాన్యం విజయవాడలో ఆరో బ్రాంచ్ నెల్కొల్పడం హర్షణీయమని వాళ్ళు కొనియాడారు. నాలుగు అంతస్థుల విశాల భవనం లో లేడీస్, జెంట్స్, కిడ్స్ రెడీ మెడ్, వేరేటీస్ తోపాటు పట్టు వస్త్రాలను నగర వాసులకు అందుబాటులోకి తీసుకు రావడం స్వాగతస్తున్నామని పేర్కొన్నారు. లక్కీ షాపింగ్ మాల్ ని ప్రారంభించిన సీతారామం సినిమా హీరోయిన్ మృణాల్ టాకూర్ షో రూమ్‌లో నాలుగు అంతస్తులో సందడి చేశారు. కంచి పట్టు చీరలను ఆసక్తిగా తిలకించిన ఆమె వాటిని ధరించి ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను విజయవాడ రావడం సంతోషంగా ఉందన్నారు. న్యూ ఇయర్ పండుగ సంక్రాంతి పండుగలు పురస్కరించుకొని లక్కీ షాపింగ్ మాల్ అందిస్తున్న బంపర్ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. లక్కీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి జోగి రమేష్ కు లక్కీ షాపింగ్ మాల్ ఓనర్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియ జేశారు. తక్కువ ధరలకే నాణ్యమైన వస్త్రాలను అందించడం లక్కీ షాపింగ్ మాల్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ ప్రాంత వాసులు తమను అందరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

బ్యాడ్మింటన్‌లో రైల్వే ఉద్యోగికి బంగారు పతకం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సీనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రైల్వే ఉద్యోగి బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. 68వ సీనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 24 నుండి 28 వరకు కేరళలోని కొల్లాంలోని కొట్టారక్కరలో జరుగుతున్నాయి. అందులో గూడూరులో సిగ్నల్ & టెలికమ్యూనికేషన్స్ విభాగంలో టెక్నీషియన్-1గా విధులు నిర్వహిస్తున్న ఎం.రవీంద్ర బాబు ఈ పోటీలో రైల్వే తరుపున పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఫైనల్స్‌లో తమిళనాడు రాష్ట్ర జట్టును ఓడించి ఇండియన్ రైల్వేస్ జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. దాంతో రవీంద్ర బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. ఇండియన్ రైల్వేస్ జట్టు తరపున నేషనల్స్‌లోని అన్ని మ్యాచ్‌లలో అడారు. అతని ఆట నైపుణ్యానికి ప్రేక్షకుల నుండి భారీ చప్పట్లు అందుకున్నాడు. అంతకుముందు సౌత్ సెంట్రల్ రైల్వే జట్టుకు ప్రాతినిధ్యం వహించడం ద్వారా గత నెలలో చెన్నైలోని ఐసిఎఫ్‌లో జరిగిన ఆల్ ఇండియా రైల్వే బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నారు. అతని అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శన కోసం భారతీయ రైల్వే జట్టుకు ఎంపికయ్యాడు. డిఆర్ఎం శివేంద్ర మోహన్, ఏడిఆర్‌లు డి. శ్రీనివాసరావు(ఇన్ఫ్రాస్ట్రక్చర్), ఎమ్.శ్రీకాంత్(ఆపరేషన్స్) డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్స్ ఈరియర్ డీఎప్పీ వల్లేశ్వర బి తొక్కల, సీనియర్ డిఎస్‌టిఈ ఆర్.విశ్వనాథ్ రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి డివిజన్ గర్వించేలా చేసినందుకు రవీంద్రను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అకాక్షించారు.

దొనబండ క్వారీ ప్రాంతంలో గంజాయి దగ్ధం

విశాలాంధ్ర- కంచికచర్ల: విజయవాడ పోలీసు కమిషనరేట్ పరిధిలో భారీగా పట్టుబడిన నిషేధిత గంజాయిని కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని దొనబండ క్వారీ ప్రాంతంలో మరోమారు డిసిపి మోకా సత్తిబాబు ఆధ్వర్యంలో గుట్టలుగా పేర్చి దగ్ధం చేశారు. కొద్దిరోజుల క్రితం సుమారు 14 వేల కేజీలు దగ్ధం చేసిన పోలీసులు మరో మారు కమిషనరేట్ పరిధిలో ఆరు స్టేషన్లలో దొరికిన సుమారు 7400 కిలోల గంజాయిని గురువారం దహనం చేశారు. మండలం పరిటాల సమీపంలోని దొనబండ క్వారీ ప్రాంతంలో నందిగామ గ్రామీణ సీఐ ఐ.వి.నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో గంజాయి కుప్పల బట్టీలకు డిసిపి మోకా సత్తిబాబు నిప్పంటించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ 1992 నుంచి వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ. 3 కోట్లు ఉంటుందని చెప్పారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. కళాశాలలకు గంజాయి సరఫరా చేస్తున్న నెట్‌వర్క్‌లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. గంజాయి తదితర మత్తు పదార్థాల వాడకం పై వచ్చే అనార్ధాలను యువతకు విద్యార్థులకు కౌన్సిలింగ్ ద్వారా వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏసిపి జి నాగేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు ఏసీపీలు, సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి పోస్టుల భర్తీకి దరఖాస్తులు

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న కార్యకర్తలు, ఆయాల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సిడిపివో జీ సత్యవతి తెలిపారు. తిరువూరు సుందరయ్య నగర్ లో అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఓపెన్ కేటగిరి కి కేటాయించామని, మల్లేల ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో, కొత్తపల్లి మినీ అంగన్వాడి కేంద్రం, కొత్త రేపూడి కేంద్రాల్లో హెల్పర్ పోస్ట్ లను ఓపెన్ క్యాటగిరికి, లింగాల కేంద్రంలో హెల్పర్ పోస్టులను బిసి- బి కేటగిరీకి రిజర్వు చేసినట్లు తెలిపారు. 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి, 10వ తరగతి ఉత్తీర్ణులైన మహిళ అభ్యర్థులు నిర్దీత నమునాలో దరఖాస్తులను జనవరి 5వ తేదీ లోపు తిరువూరు ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

రెడ్‌క్రాస్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజలకు సేవలు అందించడంలో రెడ్‌క్రాస్ సహకారం మరువలేనిదని, యూత్ రెడ్‌క్రాస్ సహకారంతో గుండెపోటు నివారణపై ప్రతి కుటుంబంలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. భవాని దీక్షల విరమణ సందర్భంగా ఇంద్రకీలాద్రిపై భక్తులకు సేవలందించిన కేబీఎన్, శారద కళాశాల యూత్ రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్కర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రత్యేక ఉత్సవాల వంటి సందర్భాలలో ప్రజలకు ఇండియన్ రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూత్ రెడ్‌క్రాస్ విద్యార్థులు స్వచ్ఛందగా ముందుకు వచ్చి ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవలందించడం మరువలేనిదన్నారు. యూత్ రెడ్‌క్రాస్ సభ్యుల సేవలను వినియోగించుకునేందుకు జిల్లా యంత్రాంగం పిలుపు ఇచ్చిన తక్షణమే సైన్యంలా ముందుకు వచ్చి సేవలను అందించి అధికారులు, ప్రజల మనస్సులను దోచుకుంటారన్నారు. అటువంటి వారిని గుర్తించి ప్రశంసించాల్సిన అవసరం ఉందన్నారు. పాశ్చాత్యదేశాల్లో వాలంటీరి సేవలను గౌరవప్రదంగా భావించి స్వచ్ఛందగా సేవలు అందించేందుకు ముందుకు వస్తారన్నారు. విద్యా, వైద్య రంగాల్లో సేవలందించడం ద్వారా ఆయా రంగాల్లో భాగస్వామ్యులు కావాలన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో యూత్ రెడ్‌క్రాస్ సహకారంతో ప్రతి కుటుంబంలో గుండె పోటును గుర్తించేలా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గుండె పోటుపై అవగాహన లేక అనేక మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. కార్డియో పల్మనరీ రిసస్సియేషన్(సీపీఆర్) ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించినట్లయితే మరణాలను నివారించవచ్చన్నారు. త్వరలో విజయవాడ రూరల్ మండలంలోని అంబాపురం గ్రామంలో యూత్ రెడ్‌క్రాస్ ద్వారా సీపీఆర్ ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించనున్నామన్నారు. దశరా ఉత్సవాలు, భవాని దీక్షల విరమణ సమయంలో భక్తులకు నగరానికి చెందిన పలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు అందించిన సేవలు అభినందనీయమన్నారు. కేబీఎన్, శారద కళాశాలల ఎన్ఎస్ఎస్ యూత్ రెడ్‌క్రాస్ విద్యార్థుల సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జీ.సమరం, రెడ్‌క్రాస్ జిల్లా మేనేజర్ సీహెచ్.శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ సిబ్బంది రాధిక, అశోక్, జీ.రంజిత్, ఆర్.ఈశ్వర్, కే.శివయ్య, టీ.హేమసునీత, శారద కళాశాల కో-ఆర్డినేటర్ ఏ.దుర్గాప్రసాద్, కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు వీ.శేషగిరిరావు, డీ.పవన్‌కుమార్, సాంబశివరావు, ఆయా కాళాశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

యూనియన్ బ్యాంక్ మధురానగర్ శాఖ విలీనం నిలుపుదల

ఫలించిన మాజీ కార్పొరేటర్ లక్ష్మీతులసి పోరాటం

బ్యాంకు ముందు ఖాతాదారుల సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ : మధురానగర్‌లోని యూనియన్ బ్యాంక్ శాఖను మాచవరం బ్రాంచ్‌లో విలీనం చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని బ్యాంకు ఉన్నతాధికారులు ఉపసంహరించుకున్నారు. దీంతో బ్యాంకు ఖాతాదారులు మధురానగర్ శాఖ ముందు గురువారం సంబరాలు చేసుకున్నారు. నవంబరు 15వ తేదిన మాచవరం బ్రాంచ్ నుంచి లావాదేవీలు జరుగుతాయని ఖాతాదారులకు పత్రికా ప్రకటన ద్వారా బ్యాంకు అధికారులు తెలియజేయటం జరిగింది. ఆ ప్రకటన చూసిన మాజీ కార్పోరేటర్ లక్ష్మీతులసి బ్యాంక్ శాఖను మధురానగర్ నుంచి తరలించకుండా ఉండేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. పేద ప్రజలకు అందుబాటులో ఉందని, లాభాల బాటలో పని చేస్తుందని, బ్యాంకు తరలిస్తే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని, బస్ సౌకర్యం కూడా లేదని వివరిస్తూ పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలకు, స్థానిక పజా ప్రతినిధులకు, రాజకీయ పార్టీలకు, బ్యాంకు ప్రధాన కార్యాలయానికి, ఉన్నతాధికారులకు లేఖలు రాశారు. న్యాయస్థానానికి కూడా వెళ్లారు. న్యాయస్థానం బ్యాంక్ తరలింపుపై స్టే విధించింది. చివరకి శుక్రవారం నుంచి రిలేనిరాహార దీక్షలు చేపట్టేందుకు సన్నాహాలు చేసుకున్నారు. దీంతో బ్యాంక్ శాఖ విలీనంపై పునరాలోచించిన అధికారులు విలీన నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. మధురానగర్ ప్రాంతానికి కార్పోరేటర్‌గా ఉన్న లక్ష్మీతులసి 2008 అక్కడి ప్రజలకు బ్యాంకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఎంతో కృషి చేశారు. ఆంధ్రాబ్యాంక్ వారితో సంప్రదించి మధురానగర్‌లో బ్రాంచ్ ఏర్పాటు చేయించారు. ఈ బ్యాంక్‌ను 2008 జనవరి 24వ తేదిన లక్ష్మీతులసి చేతులు మీదుగా ప్రారంభించటం జరిగింది. ఈ బ్యాంకును మధురానగర్ నుంచి తరలించకుండా చూసేందుకు ఆమె చేసిన పోరాటం ఫలించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు ప్రధాన కార్యాలయం నిర్ణయం తీసుకుని ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవటం దేశ చరిత్రలో ప్రప్రథమని తెలిపారు. బ్యాంకు విలీనం అవుతుందని ఆందోళన చెంది తమ డిపాజిట్లు, లాకర్లను ఉపసంహరించుకున్న ఖాతాదారులు తిరిగి యధావిధిగా మధురానగర్ శాఖలో తమ డిపాజిట్లు, లాకర్లు కొనసాగించాలని కోరారు. బ్యాంకును లాభాల బాటలో ఉంచేందుకు ఉపసంహరించుకున్న డిపాజిట్లను తిరిగి బ్యాంకులో వేయాలని అభ్యర్థించారు. బ్యాంకు ఖాతాదారులు ఆమెకు మిఠాయిలు తినిపించి అభినందించారు. పూలమాలలో సత్కరించారు.

ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రజల సౌకర్యం బస్సులు నడపాలని బీసీ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు షేక్ బోయిన సుబ్రహ్మణ్యం అన్నారు. రాత్రి వేళల్లో గుడివాడ నుంచి మచిలీపట్నం కు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు రాత్రి వేళలో బస్సు సౌకర్యం లేనందువల్ల గుడివాడ నుంచి మచిలీపట్నం రావడానికి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. రాత్రి 8 గంటలకే చివరి బస్సు కావడంతో ఇబ్బంది ఏర్పడుతొందన్నారు. కాబట్టి రాత్రి 10 గంటలకు మరొక బస్సు సర్వీసును గుడివాడ నుంచి మచిలీపట్నంకు ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ కు బీసీ సంక్షేమ సంఘం తరఫున వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి పట్టణ అధ్యక్షులు తోట బాబు, జోగి శివ, విశ్వనాథ్ పల్లి సుబ్రహ్మణ్యం, బెల్లంకొండ రవి, చేబోయిన కోటేశ్వరరావు, జన్ను గోవిందు,పుట్టి రాజశేఖర్,బోయిన మురళి, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కృష్ణలంక 22వ డివిజన్‌లోని ఎస్‌వీ రెడ్డి మున్సిపల్ హైస్కూల్‌లో జగనన్న విద్యాకానుక పథకం కింద 8వ తరగతి చదువుతున్న 39 మంది విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి గురువారం ట్యాబ్‌లు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లితండ్రులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, వైస్సార్సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, పలువుర స్థానిక పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంగనవాడి కార్యకర్తలు, సహాయకులకు దరఖాస్తులు

విశాలాంధ్ర-నందిగామ: ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న ఐదు అంగనవాడి కార్యకర్తలు, మూడు అంగన్వాడి సహాయకరాండ్ల పోస్టులకు వచ్చేనెల జనవరి 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలని సిడిపిఓ భాగ్య రేణుక గురువారం ఒక ప్రకటనలులో తెలిపారు. అంగన్వాడి కార్యకర్త లకు అంగన్వాడి కేంద్రంలో నందిగామ రైతు పేట-2 ఓసి, అశోక్ నగర్ ఓసి, డివిఆర్ కాలనీ-2 లో బిసి మైనార్టీ, తక్కెళ్ళపాడు-1 లో ఎస్సీ, చింతలపాడు-1 లో బిసి-డి పోస్టు, అంగన్వాడి సహాయకురాండ్ల కు కొల్లికొల్ల-2 లో బిసి- డి, మళ్లపాడు-1 లో ఎస్సీ, ముప్పాళ్ళ-5 లో ఓసి మహిళలకు కేటాయించినట్టు సిడిపివో తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు పదో తరగతి పాసై, 2022 జూలై ఒకటో తేదీకి 21 సంవత్సరం నిండి 35 సంవత్సరాల లోపు మహిళలు, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె తెలిపారు, వివరాలకు నందిగామ ఐసిడిఎస్ కార్యాలయంలో ను,94 40 81 45 98 ఫోన్ నెంబర్లు ద్వారా వివరాలు సంప్రదించవచ్చునని సిడిపిఓ తెలిపారు.

టీడీపీ కార్యకర్తలకు ఘన నివాళి

విశాలాంధ్ర-వీరులపాడు: నెల్లూరు జిల్లా కందుకూరులో నిర్వహించిన టిడిపి సభలో జరిగిన ఘటనలో కార్యకర్తలు మరణించడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని వీరులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస్ అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జుజ్జూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశం లో బుధవారం రాత్రి చంద్రబాబు సభకు హాజరై దుర్ఘటనలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సంతాపాన్ని తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జిలు చీదిరాల భారతరెడ్డి, యర్రగుంట కృష్ణరావు, యూనిట్ ఇన్చార్జి కాపా రాంబాబు నాయకులు ఐటీడీపీ కొమ్మూరి శేషు,గుర్రం శ్రీహరి నాయకులు గురవయ్య,మాదల కోటయ్య, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు

టాయ్స్ అండ్ గిఫ్ట్స్ షాపులో విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని తోట మూలలో ధన్ మన్ టాయ్స్ అండ్ గిఫ్ట్స్ షాపులో గురువారం సాయంత్రం 20 22 వ సంవత్సరంలో కొనుగోలు చేసిన వినియోగదారులకు షాప్ అధినేత కే .ధనరాజ్ డ్రా ద్వారా ప్రథమ ద్వితీయ బహుమతులు ,మరియు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు .ప్రథమ బహుమతి మేడూరు గ్రామానికి చెందిన అడ్డగిరి. కిషోర్ కు, ద్వితీయ బహుమతి గంపలగూడెం కు చెందిన హరికృష్ణకు, కన్సోలేషన్ బహుమతులు బి. జమలయ్య, కే. దీప్తి లకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కొంగల. మోజెస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ వైద్యులు డాక్టర్ కే. కిరణ్ కుమార్ మరియు వినియోగదారులు పాల్గొన్నారు.

తాత్కాలిక భవనంతో సరి..!

పూర్తిస్థాయి వసతి, సదుపాయాలకు నోచుకోని గిరిజన విద్యార్థులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విద్యావ్యాప్తి దిశగా మా వంతు కృషి చేస్తున్నాం, రూ.కోట్లు వెచ్చించి మరీ నాడు-నేడు, ట్యాబ్‌ల పంపిణీ అమలు చేస్తున్నాం. ఇది ప్రభుత్వం ఇటీవల ఇస్తున్న ప్రకటన ఇందుకు భిన్నంగా గిరిజన విద్యార్థులకు అవసరమైన స్థాయిలో సదుపాయాల కల్పనకు గత కొన్ని సంవత్సరాలుగా వేచి చూస్తున్న దుస్థితి విస్సన్నపేట గురుకుల విద్యాలయంలో ఎదురవుతోంది. వివరాల్లోకి వెళితే...విస్సన్నపేటలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 2016-17 విద్యాసంవత్సరంలో బాలుర గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. నాడు తాత్కాలిక భవనం నిర్మించి, తరగతులు ఆరంభించేశారు. నాటి నుంచి నేటి వరకు ఈ భవనాలే విద్యార్థులకు దిక్కయ్యాయి. ఆరంభంలో 120మంది విద్యార్థులతో ప్రారంభించిన విద్యాలయం నేడు 300మందికి పైగా విద్యార్థుల సంఖ్యకు చేరుకుంది. తాత్కాలిక ప్రారంభం కావటంతో ఆటస్థలం, ఉపాధ్యాయుల గృహాలే కాక, కనీసం విద్యార్థులకు అవసరమైన పూర్తిస్థాయి వసతి సదుపాయాలు సైతం ఏర్పాటు చేయలేదు. కేంద్రప్రభుత్వం ఉపప్రణాళిక నిధుల ద్వారా గురుకుల విద్యాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం దీని నిర్మాణానికి అవసరమైన స్థలం చూపకపోవటంతో నాటి భవనమే నేటికీ దిక్కవుతోంది. ఆడుకునేందుకు స్థలం లేదు, నివసించేందుకు సదుపాయం లేదు. 33 తరగతి గదులు అవసరముండగా, 12 గదులతో నెట్టుకొస్తున్నారు. చివరికి విద్యార్థులకు అవసరమైన బాత్‌రూములు, మరుగుదొడ్లు సైతం లేవు. ఒకే గదిలో పగలు తరగతులు, రాత్రి నిద్రించేందుకు సదుపాయాలు చూసుకోలేని దుస్థితిని వారు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై ప్రిన్సిపల్ జి.జాన్సన్ దేవరాజ్‌ను విచారించగా, విద్యార్థులకు అవసరమైన పూర్తిస్థాయిలో తరగతిగదులు, బాత్‌రూములు, మరుగుదొడ్లు లేని విషయం వాస్తవమేనన్నారు. వసతి, తరగతుల బోధనకు సంబంధించి ఒకే గదులు వినియోగిస్తూ, బోధన నెట్టుకొస్తున్న మాట వాస్తవమేనన్నారు. పాఠశాల ఏర్పాటు సమయంలో నిర్మించిన తాత్కాలిక భవనంలోనే నేటికీ విద్యాలయం కొనసాగటమే ఇందుకు కారణమన్నారు. పూర్తిస్థాయి సదుపాయాలతో శాశ్వత భవనాల నిర్మాణానికి కేంద్రప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం అందుకు అవసరమైన స్థలం చూపకపోవటమే ఇందుకు కారణంగా పేర్కొన్నారు. విస్సన్నపేట మండలంలో పలుచోట్ల రెవిన్యూశాఖకు స్థలాలున్న విషయం తెలిసి, తమ శాఖకు స్థలం చూపాలని పలుమార్లు మండలస్థాయి అధికారులను కోరినా, సమస్య పరిష్కారం కాలేదని ఆయన పేర్కొన్నారు.